بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 08.07.2016 (Telugu)

**అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు భారత దేశములో వివిధ సాధనాలతో జమాఅత్ పరిచయం అగుచున్నది. కాని కార్యనిర్వాహకులు, జీవిత సమర్పితులు, మురబ్బీలు వ్యక్తిగతంగా కూడ తమ ప్రయత్నములను ముమ్మరం చేయవలసిన అవసరమున్నది. దెబ్బలు కూడ పడుచున్నవి. వ్యతిరేకతలు కూడ ఎదురగుచున్నవి. అయినను వివేకమముతో మనము మన ప్రచార కార్యమును ముందుకు కొనసాగించవలెను.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.07.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి.

ఇప్పుడు నేను ఉపదేశము, గుణపాఠము గల హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు గారి కొన్ని విషయములను ప్రవేశపెట్టెదను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని విషయములను కూడ వారు ప్రస్తావించినారు. మొదటి విషయము ప్రచారము గురించి గలదు. దేశ విభజన తరువాత జల్స సాలానా (వార్షిక సభ) సందర్భమున ఖాదియాన్ జమాఅత్‌నకు ఇందులో హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సందేశము పంపిరి. ప్రచారము చేయుట మీ బాధ్యత, కనుక ఇందుకు మీరు తీవ్రంగా శ్రమించాలని వారు ఇందులో సూచించిరి. నేను నీ ప్రచారమును భూమి అంచుల వరకు చేరవేయుదునని నిస్సందేహముగా అల్లాహ్ తఆలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు సువార్తవాణి ద్వారా తెలిపెను. నా పుస్తకముల నుండి విజ్ఞానము పొంది ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ప్రచారము చేసిన విధముగా ప్రచారము చేయగలరని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ జమాఅత్ సభ్యులకు సూచించిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సందేశములోని ప్రచారము గురించి గల భాగమును నేను ప్రవేశపెట్టెదను. ఖాదియాన్‌లో అహ్మదీయుల సంఖ్య అల్పముగా యుండి, పరిమిత వసతులున్నను వారు ఈ ముఖ్యమైన బాధ్యత వైపు సూచించిరి. దర్వేషులను ప్రోత్సహించిరి. వారికి ధైర్యము కల్పించుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ కాలమును ఉదహరించిరి. నిస్సందేహముగా ఖాదియాన్‌లో మీ సంఖ్య 313 దే. కాని అల్లాహ్ తఆలా సూచించిన కార్యమును హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మొదలు పెట్టినప్పుడు ఖాదియాన్‌లో అహ్మదీయుల సంఖ్య ఇద్దరు ముగ్గురి కంటే ఎక్కువ లేకుండెననే విషయమును మీరు మర్చి పోలేదు కావచ్చును. మూడు వందల మంది నిశ్చయముగా ముగ్గురి కంటే ఎక్కువే. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడు ఖాదియాన్ జనాభా సంఖ్య 11 వందలే. 11 వందలను మూడుతో విభజించినచో 1/366 శాతం తేలును. అనగా ఒకరికి పోటీగా 366 మంది యుండిరి. వారి సందేశమును పంపినప్పుడు ఖాదియాన్ జనాభా 12 వేలు భావించినా ప్రస్తుత అహ్మదీయుల సంఖ్య ఖాదియాన్ జనాభాతో విభజించినచో 1/36 శాతం అగును. అనగా 36 మందికి పోటీగా ఒక్క అహ్మదీ. గతములో ఒక్క అహ్మదీ 366 మందికి పోటీగా యుండెను. ఫలితముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును మొదలు పెట్టినప్పటిని పోల్చుకున్నచో ఇప్పుడు మీ శక్తి పది రెట్లు అధికముగా యున్నది. ఇంకో విషయమేమనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును మొదలు పెట్టినప్పుడు ఖాదియాన్ తప్ప మరెక్కడ జమాఅత్ లేకుండెను. కానిప్పుడు భారత దేశములోనే పాతిక సంఖ్య కంటే

అధిక చోట్ల జమాఅత్‌లు స్థాపితమైనవి. ఆ జమాఅతులను చైతన్యపరచుట, ఒక క్రొత్త సంకల్పముతో నిలుపుట, ఇస్లాం అహ్మదియ్యత్ సందేశమును వారు భారత దేశ నలువైపులలో వ్యాపింపజేయుదురనే ఉద్దేశముతో వారి శక్తులను ఏకము చేయుట మీ కర్తవ్యమే. బహుశా ఇదే శాతం నేడు కూడ యుండవచ్చును. ఖాదియాన్‌లో అహ్మదీయులు వేలలో యున్నచో ఇతరుల జనాభా కూడ పెరిగినది కావచ్చును. వసతులు కూడ గతము కంటే చాలా మెరుగ్గా గలవు. అల్లాహ్ తఆలా కృపానుసారము మన సాధనాలు కూడ చాలా ఎక్కువే యున్నవి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు భారత దేశములో వివిధ సాధనాలతో జమాఅత్ పరిచయం అగుచున్నది. కాని కార్యనిర్వాహకులు, జీవిత సమర్పితులు, మురబ్బీలు వ్యక్తిగతంగా కూడ తమ ప్రయత్నములను ముమ్మరం చేయవలసిన అవసరమున్నది. దెబ్బలు కూడ పడుచున్నవి. వ్యతిరేకతలు కూడ ఎదురగుచున్నవి. అయినను వివేకముతో మనము మన ప్రచార కార్యమును ముందుకు కొనసాగించవలెను. ఇన్షాఅల్లాహ్. ప్రచారము చేయుటకు, దానిని విస్తృత పరచుటకు అల్లాహ్ తఆలా ఆదేశించినాడనే ఈ విషయమును ప్రపంచ ఇతర దేశములు కూడ గుర్తుంచుకోవలెను. ఇది పవిత్ర ఖుర్ఆన్ ఆదేశము కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇందుకు ఆదేశించినారు. ఆం‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇదే ఆదేశమిచ్చిరి. కాని ఇందుకు ప్రతి చోట, ప్రతి దేశములో మనము మరింత గట్టిగా ప్రణాళికలు రచించవలసిన అవసరమున్నది. తద్వారా ఈ కార్యమును మరింత విస్తరించగలము. ప్రచారముతో పాటు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిన వారిని కాపాడుకొనుట కూడ ఒక పెద్ద కార్యమే.

ఖ్వాజా కమాలుద్దీన్ గారు తమ విద్యను ఎలా పెంచుకొనిరి, వారి మంచి ఉపన్యాసములు, ప్రసంగముల రహస్యమేమిటో తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి.) ఒక సంఘటన తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి.) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదివి ఒక ఉపన్యాసము సిద్ధము చేసుకొనుటయే ఖ్వాజా కమాలుద్దీన్ గారి విశిష్టత. అనంతరం ఖాదియాన్ వచ్చి కొన్ని విషయములను హజ్రత్ ఖలీఫా అవ్వల్ గారితో, మరి కొన్ని విషయములు ఇతరులతో తెలుసుకునేవారు. ఇలా ఒక సంపూర్ణ ఉపన్యాసము సిద్ధము చేసుకునేవారు. దానిని తీసుకొని భారత దేశములో పర్యటించేవారు, గొప్పగా సఫలీకృతులయ్యేవారు. ఇలా చేయాలని వారనిరి. ఉపన్యాసకులకు మంచిగా అంశములను సిద్ధము చేసి ఇవ్వవలెను. వారు బయటికి వెళ్లి అవే ఉపన్యాసములను ఇవ్వవలెను. దీని ఫలితముగా సంస్థ ఉద్దేశము మేరకు ఉపన్యాసములు చేయబడును. వారేమి చెప్పెదరో మనకిక్కడ కూర్చొని యుండగానే తెలియును. అసలు ఉపన్యాసములు అవే యుండును. వీటితో పాటు స్థానిక అవసరములను బట్టి సహాయ ఉపన్యాసములుగా మరేదైనా అంశముపై వారు మాట్లాడవచ్చును.

ఈ మార్గదర్శక సూత్రము ముబల్లిఘీన్లకు కూడ గలదు, దాఇయానె ఇలల్లాహ్ (అల్లాహ్ వైపు ఆహ్వానితుల) కొరకు కూడ గలదు. విద్యా సమావేశములలో పాల్గొను వ్యక్తులకు కూడ గలదు. ఈ విధముగా ఉపన్యాసము సిద్ధము చేయబడినచో పెద్ద పెద్ద ఆచార్యులు, నామమాత్రపు ధార్మిక పండితులు, ధర్మమును విమర్శించేవారు కూడ ప్రభావితమగుదురు. ఇదియే కాక గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా మురబబ్బీలు, ముబల్లిఘీన్లను జమాఅత్‌లు ఏ విధముగా గౌరవించవలెనో కొన్ని చోట్ల గౌరవించరు. అనగా జమాఅత్ సభ్యులు తమ మురబబ్బీలు, ముబల్లిఘీన్లను ఎలా చూసుకోవాలో అలా చూసుకోరు. ఈ విషయములో కొన్ని ప్రాంతాల నుండి ఫిర్యాదులు కూడ అందుతాయి. దీనితో పాటు నేను మరో విషయమును కూడ చెప్పదలచితిని. మురబ్బీలు, ముబల్లిఘీన్లు జమాఅత్‌లలో తమ గౌరవమును స్థిరపరచుకొనుటకు విద్యా, ఆధ్యాత్మికంగా తమ స్థాయిని పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. ఈ విషయము వారిపై ఒక భారీ బాధ్యతను మోపును. తద్వారా వారికి వ్యతిరేకంగా ఏదేని తప్పుడు విషయము మాట్లాడుటకు జమఅత్‌లోని ఒక్క సభ్యునికి కూడ అవకాశము లభించదు. కొన్ని చోట్ల కొందరు నిర్వాహకులు

మురబ్బీల గురించి తప్పుడు మాటలు మాట్లాడుతారు. మురబ్బి సంస్కరించుటకు ప్రయత్నించినచో అతనికి వ్యతిరేకంగా మాట్లాడడం మొదలు పెట్టెదరు.

దుఆ ఆమోద రహస్యమేమిటి ? దీని అంతరమును తెలుపుచు వారిట్లనిరి. ఎటువంటి సంకేతములను చూపుటకు, దుఆలతో అల్లాహ్ తఆలా ప్రపంచములో గొప్ప గొప్ప విప్లవములు సృష్టించే స్థాయికి ఎదిగే ప్రజలను సిద్ధము చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వచ్చియుండిరి. కాని అల్లాహ్ తఆలా ప్రతి దుఆను స్వీకరించునని దీని భావము కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సుకుమారులు ముబారక్ అహ్మద్ మృతి చెందిరి. మౌల్వీ అబ్దుల్ కరీం గారు మరణించిరి. వారు దుఆలు కూడ చేసిరి. అయినను వారు మరణించిరి. ఇది కూడ వారి ఒక సంకేతమే. ఎందుకనగా మిర్జా ముబారక్ అహ్మద్ గురించి వారు ముందుగానే చెప్పియుండిరి. ముందుగానే చెప్పిన విషయము ఒక సంకేతమగును. కనుక ప్రతి దుఆ ఆమోదించబడదు, ప్రతి దుఆ రద్దు చేయబడదు. కాని ఏ దుఆను ఆమోదించుటకు అల్లాహ్ తఆలా నిర్ణయించునో ఆ దుఆ తప్పక పూర్తి అగును. దానిని ఎవరు రద్దు చేయలేరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని చిన్న చిన్న సంఘటనలు కూడ గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరున వారు ప్రస్తావించిరి. వాటిలో ఒకటి గూనిగల స్త్రీ గురించి ఉదాహరణ గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక గూనిగల స్త్రీ ఉదాహరణను ప్రస్తావించేవారు. ఆమె వీపుపై గూని యుండెను. ఎవరో ఒకరు ఆమెను నీ వీపు నిటారుగా కావాలని కోరుచున్నావా లేదా ఇతరులు కూడ గూనిగా మారాలని కోరుచున్నావా అని అడిగెను. కొందరు స్వభావపరంగానే మొండిగా యుందురు లేదా అసూయ కలిగియుందురు. ఆమె ఇట్లు సమాధానమిచ్చెను. ఎంతో కాలముగా నేను గూనితోనే యున్నాను. ప్రజలు నా గూనిపై హాస్యము, హేళన చేస్తుంటారు. ఈ గూని ఇక సక్కగయ్యే అవకాశము లేదు. ఇదిలాగే యుండును. ఇప్పుడు నేను ముసలితనానికి కూడ చేరుకున్నాను. కాని ఈ ప్రజలందరు గూనిగా మారినచో నేను కూడ వారిపై నవ్వి ఆనందించినచో ఎంతో సంతోషము కలుగును. వాస్తవానికి కొందరు ఇటువంటి అసూయ స్వభావము కలిగియుందురు. వారి బాధ దూరము కావాలని వారు ఆశించరు. ఇతరులు బాధపడాలని వారు కోరుతారు. ఇటువంటి అసూయులతో, ఇటువంటి అసూయతో కూడ దూరముండుటకు మనము దుఆ చేయవలెను. ఈ విధముగా మాట్లాడే అసూయులలో ఎన్నడు మనము పరిగణించబడకూడదని కూడ దుఆ చేయవలెను.

మరో అంధుని సామెత గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపేవారు. ఒక అంధుడు రాత్రి మరొకనితో మాట్లాడుచుండెను. ఇందు వలన మరో వ్యక్తికి నిద్ర పడ్డడం లేదు. హాఫిజ్ గారు దయచేసి నిద్రకు ఉపక్రమించండని అతడనెను. హాఫిజ్ గారిట్లనిరి. మేము నిద్రుంచుట ఏమిటి. మౌనము పాటించుటయే. అనగా కనులు మూసుకొని, మౌనము పాటించుటయే నిద్రించుట. నా కనులు ఇంతకు ముందే మూసుకొని యున్నవి. ఇప్పుడిక మౌనముగా యుండుటయే కదా. సరే ఉంటాను. వారిట్లనిరి. విశ్వాసునికి ఈ బాధాకరమైన ఘడియలు బాధాకరముగా యుండవు. ఎందుకనగా నేను గతములోనే ఈ పరిస్థితులకు అలవాటు పడ్డానని అనును. విశ్వాసున్ని ప్రపంచము హతమార్చదలచును. విశ్వాసి ఇట్లనును. నన్ను హతమార్చి ఏమి సాధించగలరు. నేను అల్లాహ్ తఆలా కొరకు ఇంతకు ముందే చనిపోయినాను. అల్లాహ్ తఆలా కోరిన పనిని చేయుటకు నేను సిద్ధమే. అతని కొరకు నేను ప్రాణిమిచ్చుటకు కూడ సిద్ధమే. వారిట్లనిరి. ప్రపంచము మరణముతో భయపడును. కాని ఒక విశ్వాసిని ప్రపంచము హతమార్చదలచినప్పుడు అతడు ఏ మాత్రం భయపడడు. నేను ఇస్లాం స్వీకరించిన రోజుననే మరణించినానని అతడనును. తేడా ఏముండుననగా గతములో నేను మృతినిగా నడిచేవాడిని, తిరిగేవాడిని. ఇప్పుడు మీరు నన్ను భూమిలో సమాధి చేయుదురు. నా కొరకు ఎక్కువ తేడా ఏమియును

యుండదు. నిజమైన విశ్వాసి ఆలోచన ఇలా యుండును.

మరొక సామెతి వారిట్లిచ్చేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపేవారు. ఒక స్త్రీ ఒక వివాహ వేడుకలో పాల్గొనెను. ఆమె లోభికురాలైయుండగా ఆమె వదిన విశాల దృక్పథము కలిగియుండెను. అనగా కానుకలు ఇచ్చుటలో ముందుండెడిది. ఆ స్త్రీ ఆ వవివాహములో ఒక్క రూపాయి కానుకగా ఇచ్చెను. కాని ఆమె వదిన 20/- రూపాయలు కానుకగా ఇచ్చెను. ఆమె తిరిగి వచ్చిన తరువాత వివాహ సందర్భమున నీవు ఎంత ఖర్చు చేసినావని ఒకరు అడిగెను. నేను, వదిన గారు కలిసి 21/- రూపాయలు ఇచ్చినామని అనెను. వారిట్లనిరి. కొందరు వ్యక్తులు కొన్ని జమాఅత్‌లలో ఎంతో అహమహమికతో ఖర్చు చేయుదురు. వారి ప్రత్యేక చందాలను జమాఅత్‌లు తమ పేరున ప్రస్తావించుట నేను నా వదిన కలిసి 20/- రూపాయలు ఇచ్చినామని ఈ స్త్రీ అన్నట్లే అగును. కాని జమాఅత్ చందాలను తమ పేరున చెప్పుకొను కొందరు ధనికులు కూడ యున్నారు. ఇటువంటి ఉదాహరణలు కూడ తెలియుచుండును. తమ పేరున చెప్పకున్నా మా జమాఅత్ ఇంత చందా ఇచ్చినదని తప్పక వ్యక్తపరచుదురు. వీరి జమాఅత్‌లో అందరి కంటే ఎక్కువ వీరే చందా చెల్లించేటట్లు చెప్పుతారు. చందా చెల్లించేవారిలో అధికులు పేదవారే యుందురు. ధనికులు అంత శాతంతో ఇవ్వరు.

ఒక సారి ఆటలలో తప్పుడు మాటలు మాట్లాడబడెను. ధర్మమును పాటించలేదు. సంస్థ సాంప్రదాయలను పట్టించుకోలేదు. దీనిపై హెచ్చరించుచు వారిట్లనిరి. హాస్యము, నవ్వుట సమంజసమే. నిషేధము కాదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వలసల్లం కూడ హాస్యించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ హాస్యించేవారు. మేము కూడ హాస్యించుతాము. మేము హాస్యిచంమని అనము. మేము వందసార్లు హాస్యించుతాము. కాని మా పిల్లలతో హాస్యించుతాము. మా భార్యలతో హాస్యించుతాము. సమీపులతో హాస్యించుతాము. కాని మరొకిని కించపరిచే విధముగా యుండదు. ఒకరి గౌరవమును భంగపరిచే విధంగా చేయు హాస్యము సరియైనది కాదు. అవమానించే భావము ఏర్పడే ఏదేని వాక్యము నోటితో వెలువడినచో క్షమాపణలు కోరెదము. హాస్యము నుండి నేను మిమ్ములను నివారించను. కాని జమాఅత్ అపనిందకు గురయ్యేంతగా హాస్యము చేయకూడదని నేనంటున్నాను. ఇప్పుడు కేవలం ఖాదియాన్, రబ్వాలోనే కాదు ప్రపంచములో ప్రతి చోట జమాఅత్ ఆధ్వర్యములో ఆటల పోటీలు జరుగుచున్నవి. అక్కడ జమాఅత్ అపనిందకు గురయ్యే విధముగా మాటలు మాట్లాడకూడదు. చాలా జాగ్రత్త పడవలెను.

ఆటలు అయినను, విహారము అయినను, కవి సమ్మేళనం అయినను వాటిలో ఏ కార్యము కూడ జమాఅత్ గౌరవమును భంగపరిచే విధముగా యుండకూడదు. దాని గౌరవమును సదా దృష్టి యందుంచుకోవలెను. గుణపాఠము గల ఈ కొన్ని విషయములను నేను తెలిపినాను. వీటిని గుర్తుంచుకోవలెను.

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................